విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 23, ఏప్రిల్ 2024

రాష్ట్రంలో అరాచక పాలనతోనే అంతం-నంద్యాల బహిరంగ సభలో వైఎస్ షర్మిల

విశాలాంధ్ర-నంద్యాల: రాష్ట్రంలో వైసీపీ అరాచకపాలనతో ప్రజలందరూ విసిగిపోయారనీ.. అలాంటి పాలనకు అంతం పలకాలంటే కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల పేర్కొన్నారు. నంద్యాలలోని గాంధీచౌక్‌లో జరిగిన ఏపీ న్యాయ్‌యాత్రసభలో వైఎస్ షర్మిలపాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ చంద్రబాబు బిజెపితో ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకుంటే.. వైయస్ జగన్ మాత్రం బిజెపికి మోకరిల్లి మద్దతు తెలుపుతున్నారని ఆమెఆరోపించారు.శిల్పా వాళ్ల ఓట్లన్ని కోనేశారంట కాదా.. ఫర్‌సెల్ నా...ఇసుక, భూ మాఫియాలో బాగా సంపాదించారు. డబ్బులు తీసుకోండి... తీర్పు మాత్రం అలోచించి ఇవ్వాలన్నారు. మీరు ఒక్కరికి ఓటు వేస్తె. ఆ కుటుంబంలో అందరు ఎమ్మెల్యేలేనా..ఒక్క కానిస్టేబుల్‌ను సంపితే..మరి సామాన్యలు ఏలా బ్రతకాలి..అంత అరాచకం జరుగుతున్నా రేప్‌లు జరుగుతున్న వారిపై ఒక్క ఎంక్వైరీ జరగలేదంటే మరి సామాన్యుడి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి వారికే మళ్లీ జగన్మోహన్‌రెడ్డి సీట్లు ఇచ్చారు. చిన్నాన్నను చంపిన వారికే సీటు ఇచ్చాడని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల కిందట నంద్యాల వచ్చినప్పుడు కుందూ నది వెడల్పు అన్నారు ఎక్కడ... ఎన్నికల హామీల్లో రాష్టంలో. 2.30 లక్షలు భర్తీ చేస్తామన్నారు... ప్రతిసంక్రాతికి జాబ్ క్యాలండర్ అన్నారు. మెగా డీఎస్సీ అన్నారు.. ఎన్నికల ముందు నిరుద్యోగులను మోసం చేయడానికి దగా డీఎస్సీ ఇచ్చారని విమర్శించారు. ఇదేళ్లలో ఒక్కసారైనా ప్రజల్లోకి వచ్చారా... కేవలం ఎన్నికల ముందే సిద్ధం పేరుతో ప్రజల్లోకి వస్తున్నారు. బీజేపీతో కుమ్మకై చంద్రబాబు, జగన్‌లు రాష్టంలో ట్రాయాంగిల్ లవ్‌స్టోరీ నడుపుతున్నారని ఆమె ఆరోపించారు. బిజెపి మతతత్వ పార్టీ అని వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు బిజెపి చర్యలను తీవ్రంగా ఖండించేవారన్నారు.గోధ్రలో జరిగిన హింసను రాజశేఖరరెడ్డి ఖండించారని, వైఎస్ఆర్ బిడ్డగా ఉన్న జగన్మోహన్ రెడ్డి మణిపూర్ సంఘటనపై జగన్ ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు అవుతాయని, కాంగ్రెస్ ప్రతి కుటుంబానికి ఐదు లక్షలు ఇస్తుందని, రాజశేఖరరెడ్డి పాలన కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నంద్యాల పార్లమెంట్ కు లక్ష్మి నరసింహను, అసెంబ్లీకి గోకుల్ కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు. అంతకు ముందు సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకన్న, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్,నంద్యాల ఎంపీ అభ్యర్థి లక్ష్మినరసింహ, తదితరులు మాట్లాడారు.

నంద్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గోకుల్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ నాన్ లోకల్ ఎమ్మెల్యే నంద్యాలకు చేసిందేమి లేదన్నారు. సందే ఎమ్మెల్యే సందులు, గోందుల్లో రోడ్లు వేసి ఇదీ అభివృద్ధి అంటున్నారని, శిల్పా కుటుంబం దోచుకోవడం, దాచుకోవడం తప్ప అభివృద్ధి లేదని, వాళ్ల వారి కుటుంబ సభ్యులు ఆస్తులు సంపాదించు కోవడం తప్ప ఏమి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల మోహన్ రావు, దాసరి చింతలయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహ, సీపీఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బస్సుయాత్ర విజయవంతం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గోకుల కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల చేపట్టిన 'ఏపీ న్యాయ బస్సుయాత్ర'ను విజయ వంతం చేసినందుకు నంద్యాల నియోజకవర్గ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతున్నట్లు నంద్యాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోకుల కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వామపక్ష పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏపీసీసీ చీఫ్ వైయస్ షర్మిల నంద్యాలకు వచ్చిన "ఏపీన్యాయబస్సుయాత్ర"కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.నంద్యాల ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి గోకుల కృష్ణారెడ్డి అలాగేకాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల మోహన్ రావు, చింతలయ్య, సిపిఎం నాయకులు, సిపిఐ నాయకులు శ్రీనివాసులు న్యాయవాది ప్రసాద్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అసెంబ్లీ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గోకుల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఊహించిన దానికంటే అశేషంగా ప్రజలు పాల్గొనటమే కాకుండా మిత్రపక్షాల నాయకులు అందరూ ఏకమై న్యాయ బస్సు యాత్రను విజయవంతం చేయడం సంతోషంగా ఉందన్నారు.ముఖ్యంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు సహకారం అందించడం వలననే కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయిందని తెలిపారు. ముఖ్యంగా ఆదివారం సాయంత్రం జరిగిన బహిరంగ సభలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎంత అనుకూలంగా ఉన్నారో ప్రత్యక్షంగా చూసి నాకు ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా మహిళలు వైఎస్ షర్మిలమ్మ వస్తుందని రాత్రి వరకు వేచి ఉండడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉంటూ దేశ ప్రజలకు నరకయాతన చూపిస్తుందని విమర్శించారు.బిజెపి ప్రభుత్వం కులాల మధ్య,మతాల మధ్య గొడవలు సృష్టిస్తూ మత కలహాలకు కారణమవుతుందని ఆయన ఆరోపించారు.రాబోవు ఎన్నికలలో కేంద్ర రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ గెలిచి సుస్థిరమైన పాలనను ప్రజలకు అందిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో "హస్తం గుర్తుపై" ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు మీడియా సమావేశం ద్వారా విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల మోహన్ రావు అలాగే చింతలయ్యలు మాట్లాడుతూ వైయస్ షర్మిలమ్మ ఎన్నికలలో భాగంగా ఎన్నికల శంఖారావాన్ని పూరించి ప్రచార యాత్రలో భాగంగా నంద్యాలకు వచ్చి ఎన్నికల ప్రచారం నిర్వహించి విజయవంతం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. కాబట్టి రాబోవు ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తెలుగుదేశం పార్టీకి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

అట్టహాసంగా భూమా అఖిలప్రియ నామినేషన్

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సోమవారం భూమా అఖిలప్రియ నామినేషన్ దాఖలు చేశారు. అఖిలప్రియ స్వగృహం నుంచి ప్రత్యేక వాహనంపై ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈర్యాలీలో పెద్దఎత్తున టీడీపీ, జనసేన, బిజెపి శ్రేణులు పాల్గొన్నారు. నామినేషన్ వేసేందుకు లోనికి ఐదుగురికి మాత్రమే అనుమతి ఇచ్చారు. రిటర్నింగ్ అధికారి మల్లికార్జున్‌రెడ్డికి అఖిలప్రియ తన కుమారుడితో కలిసి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో అఖిలప్రియ భర్త భార్గవరామ్, యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి, కేంద్ర కాటన్ బోర్డు మాజీ సభ్యులు సిపి శ్రీనివాసరెడ్డి, తాలూకా జనసేన ఇన్చార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డితో పాటు సోదరులు, జున్ను ప్రసాద్ రెడ్డి, పెసరవాయి చాంద్‌బాష, బిజెపి లక్ష్మిరెడ్డి, గంగుల పృధ్వీరాజ్ కుమార్ రెడ్డి, ప్రహ్లాదరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బివి రామిరెడ్డి, డాక్టర్ రామ్ గోపాల్‌రెడ్డి, సింగం భరత్‌రెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్‌భాష, మాజీ జెడ్పిటిసి చాంద్ బాష, కాంట్రాక్టర్ నన్నేబాయ్‌గారి జిలాని, చాగలమర్రి మాజీ సర్పంచ్ అన్సర్‌భాష, మండల కన్వీనర్లు నరసింహారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నారాయణరెడ్డి, రంగనాయకులు, శేఖర్, భూమా బ్రహ్మానందరెడ్డి, భూమా సందీప్‌రెడ్డి, సిద్ధిసత్యంలు పాల్గొన్నారు.

24న గంగుల బ్రిజేంద్రారెడ్డి నామినేషన్

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బ్రిజేంద్రారెడ్డి ఈనెల 24న బుధవారం నామినేషన్ వేయనున్నారని రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గంగుల కుటుంబాల శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

చంద్రబాబు చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న బీసీ

విశాలాంధ్ర-బనగానపల్లె: శ్రీశైలం పర్యటనలో ఉన్న తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులమీదుగా సోమవారం బిఫాంను బనగానపల్లె టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్థన్‌రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దీవెనలతో చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బిఫామ్ అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.బనగానపల్లె నియోజవర్గంలో టీడీపీ జెండా ఎగురవేసి తమ అధినేత చంద్రబాబుకు కానుక ఇస్తానన్నారు. తనకు రెండోసారి అవకాశం కల్పించినందుకు చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

వేసవి దుక్కులు ఎంతో మేలు

విశాలాంధ్ర-చాగలమర్రి: పంట పొలాల్లో వేసవి దుక్కులు చేయడంతో పంట దిగుబడులకు ఎంతో మేలు కలుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు తెలిపారు.సోమవారం మండలంలోని మద్దూరు గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ఆకస్మి కంగా తనిఖీ చేసి వివిధ రకాల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలుపు యాజమాన్య ప్రక్రియ వేసవికాలం నుంచి చేపడితే కలుపు మందులు ఆశ్రయించకుండా రైతులు ప్రత్యామ్నాయ పద్ధతులపై దృష్టి సారించడానికి వీలు కలుగుతుం దన్నారు. భూమిని లోతు దుక్కులు దున్నడంతో మిగిలిపోయిన కలుపు మొక్కలు పూర్తిగా నాశనం చేయవచ్చన్నారు. రైతులు ఎవరైనా వారిపొలంలో భూసార పరీక్షలు చేయించదల్చుకున్నా రైతులు అందుబాటులో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రాలు, జిల్లా భూసార పరీక్ష కేంద్రాల్లో భూసార పరీక్ష చేయించుకోవచ్చన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు రాబోవు ఖరీఫ్‌పంట కాలానికి అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

శ్రీరాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గడివేముల: మండల కేంద్రమైన గడివేముల లోని శ్రీరాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల పదిఫలితాల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి సత్తా చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామేశ్వర రావు, పాఠశాల ఏవో యం.బి.యస్. రాఘవేంద్ర రావులు పేర్కొన్నారు. సోమవారం విడుదలైన ఫలితాల్లో తమ విద్యార్థులు యస్. కమీరా,యస్.ఖాజాపిర్ 574, కె.నందకిషోర్ 572, కె. ఈశ్వర్ 572, యస్.ముఖేష్ 566 మార్కులను సాధించారన్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరికి 500 మార్కులకు పైగా రావడం జరిగినది. 500 మార్కులకుపైగా 20 మంది విద్యార్థులు సాధించారు. మా పాఠశాలలో 95% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. అందుకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఫరూక్ ముఖ్య అనుచరలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-నంద్యాల: నంద్యాల తెలుగు దేశం పార్టీ అభ్యర్థి ఫరూక్ ముఖ్య అనుచరులైన సుహెల్ రానా, మహబూబ్ బాషాలతో సహా 300 మంది టీడీపీ కార్యకర్తలు వైసీపీ నాయకుడు గన్నికరీం ఆధ్వర్యంలో మాజీమంత్రి శిల్పా మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషల ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. వైసీపీ విజయానికి ప్రతి ఒక్కరూ అకుంఠిత దీక్షతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి వారి రాజకీయాల లబ్ధి కోసం ధర్నాలు, నిరసనలు, ఆందోళనలు అనేక కార్యక్రమాలు చేసిన వీరంతా టీడీపీ చేస్తున్న మోసాన్ని పసిగట్టి వైసీపీ తోనే తమకు న్యాయం జరుగుతుందని నమ్మి, విశ్వసించి పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. శిల్పా కుటుంబం ఇంటి తలుపులు ఎప్పుడు తెరిచి ఉంటాయని, మీ అందరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఐదేళ్లుగా పార్టీలో క్రియా శీలకంగా పని చేశామన్నారు. అయితే తెలుగుదేశం పార్టీ అధి నేత చంద్రబాబు బిజెపి పార్టీతో పొత్తులు పెట్టుకోవడం దౌర్భాగ్యమైన పరిస్థితి అన్నారు. ఇది ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ లందరికీ నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. వైసీపీలో చేరడం జరిగిందని తెలిపారు.

కొనసాగుతున్న నామినేషన్ల పర్వం- జిల్లా ఎన్నికల అధికారిడా.కె.శ్రీనివాసులు

విశాలాంధ్ర -నంద్యాల :నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నాలుగో రోజు సోమవారం పార్లమెంట్ కు 6, అసెంబ్లీ నియోజకవర్గాలకు 19 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సంబంధిత పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులకు సమర్పించారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు సోమవారం తెలిపారు. నంద్యాల పార్లమెంట్ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బైరెడ్డి శబరి, స్వతంత్ర అభ్యర్థులుగా వెంకటరమణ, మల్లేశ్వరుడు, జి. పుష్పావతి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మేకల హిమబిందు. అలాగే ఆళ్లగడ్డ అసెంబ్లీకి భూమా అఖిలప్రియ, టిడిపి, వెంకటరమణ, నీతి నిజాయితీ పార్టీ,ముక్కమల్ల కృష్ణారెడ్డి, ప్రజా ఏక్తాపార్టీ, శ్రీశైలం అసెంబ్లీకి చంద్రశేఖర్, బహుజన సమాజ్ పార్టీ, బుడ్డా రాజశేఖర్ రెడ్డి టిడిపి (2 సెట్లు), మహమ్మద్ యూనిష్, ఎస్డిపిఐ, చింత నాగేశ్వరరావు, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ (2 సెట్లు), నందికొట్కూరు అసెంబ్లీకి జి జయసూర్య, బండి జయరాజు, టిడిపి, ధారా సుధీర్, వైఎస్ఆర్పిపి, ఎం. బాలరాజు, స్వతంత్ర అభ్యర్థి, నంద్యాల అసెంబ్లీకి టిడిపి తరపున ఎన్ఎండి ఫరూక్, బనగానపల్లె అసెంబ్లీకి కునుదుల వెంకటరెడ్డి, ఎర్రగుడి మధు కృష్ణ, గోగుల సుగుణమ్మ, స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ లు దాఖలు చేశారు. డోన్ అసెంబ్లీకి బుగ్గన రాజేంద్రనాథ్, వైఎస్ఆర్పిపి పార్టీ(2 సెట్లు), ఆవుల మహేష్, స్వతంత్ర అభ్యర్థి,కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీకి నామినేషన్ లు దాఖలు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

డోన్ నియోజకవర్గ అభివృద్ధి నిరోధకులు కె.కే.లే - వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుగ్గన

విశాలాంధ్ర-డోన్ రూరల్ : వైసీపీ ఎమ్మెల్యేఅభ్యర్థిగా బుగ్గన సోమవారం ఆర్టీవో కార్యాలయంలో ఆర్టీవో మహేశ్వర్‌రెడ్డికి నామినేషన్ సమర్పించిన అనంతరం బుగ్గన స్వగృహం నుండి భారీ ర్యాలీతో తారక రామానగర్, కంబాలపాడురోడ్డు మీదుగా పాత బస్టాండ్ చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో రాజారెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఆత్మ క్షోభించేలా డోన్ టీడీపీ అభ్యర్థి సూర్యప్రకాశ్ రెడ్డి మాటలు, చేతలు ఉంటున్నాయని బుగ్గన విమర్శించారు.డోన్ విపక్షాలకు అభివృద్ధి చూపిస్తాం రమ్మని తాను కోట్లకు సవాల్ విసిరి వారమైనా కనీస స్పందన లేదని మంత్రిబుగ్గన మరోసారి వెల్లడించారు. గోరుకల్లు రిజర్వాయర్ నుంచి డోన్ నియోజకవర్గానికి భవిష్యత్‌లో తాగునీటి కొరత లేకుండా వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేయడం అభివృద్ధి కాదా అని ఆయన ప్రశ్నించారు.36 చెరువులకు నీరు నింపడం, 100 పడకల ఆస్పత్రి నిర్మాణం, బీసీ, ఎస్సీలకు ప్రత్యేక పాఠశాలల ఏర్పాటు, కేంద్రీయ విద్యాలయం, ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ మార్కెట్, మున్సిపల్ ఆఫీస్, ఐటీడీఆర్ ప్రాజెక్టులు అభివృద్ధి కాదా అన్నారు. చంపిన వారిని పక్కన పెట్టుకుని తిరిగే మీకు అభివృద్ధి గురించి ఏం తెలుస్తుందని సూటిగా ప్రశ్నించారు. నాడు మీరు ప్రజల కోసం కలిసుంటే 100కు పైగా మహిళలు తమ భర్తలను కోల్పోయేవారా అన్నారు. అభివృద్ధి గురించి తెలిసిన వారైతే కోట్లస్వగ్రామానికి రోడ్డెందుకు వేయలేకపోయారు? ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రైల్వేకేంద్ర మంత్రిగా కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి చేసిన పని చెప్పుకోవడానికి ఒక్కటైనా ఉందా చెప్పాలన్నారు.కోట్ల నిజంగా భోగీల ఫ్యాక్టరీ తెచ్చి ఉంటే రాజకీయాల నుంచి వైదొలుగుతా అని నాడు కేఈ ప్రకటించిన మాట వాస్తవం కాదా అన్నారు. సబ్ కోర్టును డోన్‌లో ఎందుకు కట్టలేకపోయారో చెప్పాలన్నారు. రూ.23కోట్లతో మా ప్రభుత్వ హయాంలో సబ్ కోర్టును నిర్మిస్తున్నామన్నారు. రూ.50 లక్షలతో కట్టించాలనుకున్న పాఠశాల భవనాన్ని నాడు ఇద్దరు 'కేకేలు' అనుమతుల పేరుతో ఆపింది నిజం కాదా అంటూ మండిపడ్డారు. గత టీడీపీ హయాంలో నాయీ బ్రాహ్మణుల స్థలాలు ఆక్రమించుకున్నారు, ప్రతి పనికి కప్పం వసూలు చేసిన జ్ఞాపకాలను డోన్ ప్రజలు నేటికీ మరవలేదన్నారు.మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ బేతంచెర్ల పర్యటనలో మళ్లీ సారా కాసుకోండి, మైనింగ్‌లో దోచుకోండని చెప్పడం దిగజారుడుతనా నికి నిదర్శనమన్నారు. ఇదేనా మీరు చేయబోయే అభివృద్ధి? పెట్టబోయే పరిశ్రమలివేనా అని సూటిగా ప్రశ్నించారు. టీడీపీలోకి రాకపోతే కాళ్లు విరగ్గొడతారా అంటూ తెలుగుదేశం పార్టీలోకి బెదిరించి ఆహ్వానిస్తున్నదెవరని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం సాధించిన ప్రగతిని బుగ్గన వివరించారు.

పది ఫలితాలలో మదర్ మోడల్ ప్రభంజనం

విశాలాంధ్ర-అవుకు: పది ఫలితాల్లో అవుకులోని మదర్ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని మృదుల 595 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిందని పాఠశాల కరస్పాండెంట్ ముచ్చల పురి శ్రీనివాసులు అన్నారు. పాఠశాల లో 87 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 100% ఉత్తీర్ణతతో 87 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. మృదుల 595 మార్కులు సాధించి మండల టావరుగా నిలిచిందని అన్నారు. తేజస్వి 591 మార్కులు, లికిత 590 మార్కులు సాధించారని అన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు మరియు అధ్యాపక బృందం అభినందించారు.

పదిలో సత్తా చాటిన మోడల్ స్కూల్

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: పది ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యా ర్థినిలు సత్తా చాటారు. పాఠశాలలో 63 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 61 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమ పాఠశాలకు చెందిన డి.ఉష 564తో మండల టాపర్‌గానూ, ఎం.మల్లీశ్వరి 553 మండల ద్వితీయ స్థానం, కే. హర్షియా 542 సాధించి మండలంలో తృతీయ స్థానంలో నిలిచిందన్నారు. మండలంలో 265 మంది విద్యార్థులు హాజరు కాగా 232 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో వీర ప్రతాప్‌రెడ్డి తెలిపారు.

జిల్లా టాపర్‌గా గుండ్ల సింగవరం పాఠశాల విద్యార్థి

విశాలాంధ్ర-అవుకు: మండలంలోని గుండ్ల సింగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కసిరెడ్డి అమరేశ్వర్ రెడ్డి 591 మార్కులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విభాగంలో జిల్లా టాపర్‌గా నిలిచాడని మండల విద్యాధికారి శ్రీధర్‌రావు తెలిపారు. మండలంలో 12 ప్రభుత్వ మరియు రెండు ప్రైవేటు పాఠశాలకు చెందిన 575 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 88.2% ఉత్తీర్ణతతో 507 మంది విద్యార్థులు తీర్ణత సాధించారన్నారు. గుండ్ల సింగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కసిరెడ్డి అమరేశ్వర్ రెడ్డి 591 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాల విభాగంలో మండల టాపర్‌గా నిలువగా, సుంకేసుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని 569 మార్కులతో అర్చన రెండోస్థానంలో నిలిచింది. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని దివ్య 568 సాధించి మూడోస్థానంలో నిలిచిందన్నారు. ఆదర్శపాఠశాల 96.3% ఉత్తీర్ణతతో మండలంలో అగ్రస్థానంలో నిలవగా చెన్నంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 64.7% ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచిందని వివరించారు.

ప్రభుత్వ పాఠశాలలో విరిసిన విద్య కుసుమం

విశాలాంధ్ర-డోన్ రూరల్: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మొత్తం 236 గాను 138మంది ఉత్తీర్ణత సాధించారని, అందులో కొంత మంది తమ సత్తాచాటుతు విద్యలో రాణిస్తున్నారని ప్రధానోపాధ్యాయులు అన్నారు. స్థానిక పాతపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పుటోల్ల తేజవర్ధన్ 570 మార్కులు సాధించిన సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు పద్మావతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉత్తమవిద్యను బోధించినట్లయితే అత్యుత్తమ ఫలితాలు సాధ్యమన్నారు. అత్యధిక మార్కులు సాధించిన తేజవర్ధన్‌కు అభినందనలు తెలిపారు. తేజ తల్లిదండ్రులు జయకర్, కాత్యాయని మాట్లాడుతూ తేజవర్ధన్ ముందు నుండి చదువు పట్ల ఆసక్తి కలిగి ఉండేవాడని తెలిపారు. శివప్రసాద్, బాబు, లక్ష్మయ్య, సుబ్బరాయుడు, లక్ష్మీకాంతరెడ్డి, సురేష్ ,దేవేంద్రప్ప, మునిరాజు, శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

పది ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-నంద్యాల అర్బన్ : ఏపీలో సోమవారం ప్రకటించిన పది పరీక్షా ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యా సంస్థలు ప్రభంజనం సృష్టించాయని విద్యాసంస్థల ఏ.జి.ఎం సురేష్, ఆర్.ఐ. కోటయ్య చౌదరిలు తెలిపారు. మూడేళ్లుగా జిల్లాలో టాప్ మార్కులు సాధిస్తూ విజయ దుందుభి మోగిస్తున్న సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మొత్తం 600 మార్కులకు గాను, నంద్యాల జిల్లాలో 596 ఒకరు, 594 ఒకరు, 593 ఇద్దరు, 592 ఇద్దరు, 591 ఆరుగురు, 590 మార్కులతో ఒకరు విజయం సాధించారని తెలిపారు. అలాగే 590 పైగా 13 మంది, 580 పైన 63 మంది, 570 పైన 114 మంది సాధించారని, 550 పైన 237 మంది సాధించారని వారు తెలిపారు. ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించుటకు కారణం ఉత్తమ క్రమశిక్షణతో పాటు మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడా సులువుగా అర్ధమయ్యేటట్లు పాఠాలు బోధించడమేనని చెప్పారు. ఈవిజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లిదండ్రులు, సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

పది ఫలితాల్లో విశ్వశాంతి విద్యార్థుల ప్రతిభ

589 మార్కులు సాధించిన మునసిప

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ: రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించిన పది ఫలితాల్లో పట్టణానికి చెందిన విశ్వశాంతి హై స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. అందులో భాగంగా వి. మునిసిప అనే విద్యార్థిని 589 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. అలాగే ఆకుల యోగానంద్, తిరుమలేష్ అనే విద్యార్థులు 581 మార్కులు, సల్మా అనే విద్యార్థిని 572 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల నుంచి 78 మంది విద్యార్థులు పరీక్షలు రాయగ అందరూ ఉత్తీర్ణులయ్యారన్నారు. 42 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారన్నారు. పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించడం పట్ల శ్రీనాథ్ రెడ్డి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ మంచి మార్కులు సాధించిన విద్యార్థులను, కృషిచేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టిస్తూ చక్కటి క్రమశిక్షణతో సంస్కారవంతమైన విలువలతో కూడిన విద్యను అందిస్తూ నేటి పోటీ ప్రపంచంలో అవసరమైన విద్యను అందిస్తూ క్రీడారంగంలో రాణిస్తూ తల్లిదండ్రుల కలలు సహకారం చేస్తూ ఆళ్లగడ్డను చదువుల గడ్డగా జిల్లా స్థాయిలోనే మంచి పేరు తెచ్చేందుకు కృషి చేస్తామని ఈ కృషిలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సహకారానికి ధన్యవాదాలు తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 23, ఏప్రిల్ 2024

అట్టహాసంగా సీపీఐ(ఎం)ఎమ్మెల్యే అభ్యర్థి నామినేషన్ దాఖలు



విశాలాంధ్ర - కర్నూలు సిటీ :ఎన్నికల పోరు ప్రారంభమైన నేపథ్యంలో సీపీఐ(ఎం) పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్ దేశాయి సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ఆర్వోను కలిసి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఎర్రజెండాల రెపరెపలతో ఎరుపెక్కి ఇక విజయం మాకే సొంతం అన్న ధీమాను వ్యక్తం చేసేలా ర్యాలీలో కార్యకర్తల ఉత్సాహం కన్పించింది. నామినేషన్ దాఖలు చేసిన సమయంలో అభ్యర్థి వెంట సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి, రాంభూపాల్, రాష్ట్ర నాయకులు ఓబులు, ధనలక్ష్మి, సీపీఐ రాష్ట్ర నాయకులు జగన్నాథం, నంద్యాల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్, అడ్వకేట్ వెంకట స్వామి, పి.నిర్మల ఉన్నారు. కార్యక్రమంలో వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

రవీంద్ర విద్యార్థుల విజయకేతనం



విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్థానిక అబ్బాస్ నగర్ లోని రవీంద్ర పాఠశాలలు పదో తరగతి పరీక్ష ఫలితాలలో అద్భుత విజయాన్ని సొంతం చేసుకు న్నాయి. పాఠశాల అత్యధికంగా జి.యోగేంద్రనాథ్ రెడ్డి 594 మార్కులు సాధించగా, ఎస్ శివరామకృష్ణ 593, సాయి సుశ్రిత వైష్ణవి 592, ఎం.సాయి శ్రీ రెడ్డి 591 మార్కులు సాధించారు. ఈ అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఈ విజయము సాధించడానికి కృషిచేసిన కోఆర్డినేటర్లను, అధ్యాపకులను, విద్యార్థుల తల్లిదండ్రులను రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి పుల్లయ్య, చైర్మన్ జివిఎం మోహన్ కుమార్, అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్, వైస్ చైర్మన్ జి. వంశీధర్ అభినందించారు.

అట్టహాసంగా సీపీఐ అభ్యర్థి రామచంద్రయ్య నామినేషన్

విశాలాంధ్ర-పత్తికొండ: ఇండియా కూటమి బలపరిచిన పత్తికొండ నియోజకవర్గం సీపీఐ అసెంబ్లీ అభ్యర్థిగా పి.రామచంద్రయ్య సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. రామచంద్రయ్య నామినేషన్ అట్టహాసంగా జరిగింది. నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ హాజరయ్యారు. పత్తికొండ, తుగ్గలి, మద్దికేర, వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల నుండి సీపీఐ శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుండి ర్యాలీ ప్రారంభమై సుంకం గేట్, తేర్ బజార్ మీదుగా గుత్తి సర్కిల్ వరకు కొనసాగింది. ఈ ప్రదర్శనలో ఎర్రజెండాలు రెపరెపలాడాయి. ప్రదర్శన ముందు ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరాముడు, నాగరాజు, నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్యలు ఆలపించిన విప్లవ గేయాలు, డప్పు వాయిద్యాలు పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, అసెంబ్లీ అభ్యర్థి పి. రామచంద్రయ్య, కర్నూలు ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు ప్రసంగించారు. నిత్యం ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసే రామచంద్రయ్యను గెలిపించాలన్నారు. బీజేపీకి ప్రత్యక్షంగా టీడీపీ, జనసేన పార్టీలు, పరోక్షంగా వైసీపీలు మద్దతు ఇస్తున్నాయని, ఎవరికి ఓటు వేసిన మోడీకి వేసినట్లేన న్నారు. ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని, రాష్ట్ర భవిష్యత్తును బాగు చేసుకోవాలన్నారు. పత్తికొండ సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పి.రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు, కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో రిట ర్నింగ్ అధికారి రామలక్ష్మికి నామి నేషన్‌పత్రాలు అందజేశారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల శేఖర్, నక్కి లెనిన్ బాబు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ఎన్ రసూల్, మునెప్ప, మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమ లింగప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, డి.రాజా సాహెబ్, అజయ్‌బాబు, మద్దిలేటి శెట్టి, రంగన్న, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్, కారు మంచి, భాస్కర్ యాదవ్, వంపన్న గౌడ్, తుగ్గలి, మద్దికేర, వెల్దుర్తి, క్రిష్ణగిరి మండ లాల కార్య దర్శులు సుల్తాన్, నాగరాజు, కృష్ణ, ఖలీల్, పట్టణ కార్యదర్శి రామాంజ నేయులు, బొంతి రాళ్ల సర్పంచ్ రవి మోహన్, జిల్లా సమితి సభ్యులు గురు దాస్, సురేం ద్ర కుమార్, కారన్న, కృష్ణయ్య, తిమ్మ య్య, పెద్ద ఈరన్న, నంద్యాలజిల్లా సీపీఐ నాయకులు రాధాకృష్ణ, పులి శేఖర్, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

పత్తికొండకు తరలి వెళ్ళిన సీపీఐ శ్రేణులు

విశాలాంధ్ర - కోడుమూరు : పత్తికొండ నియోజకవర్గం అసెంబ్లీకి ఇండియా కూటమి అభ్యర్థిగా సిపిఐ పార్టీ నుంచి పోటీ చేస్తున్న టి రామచంద్రయ్య నామినేషన్ కార్యక్రమానికి కోడుమూరు సీపీఐతోపాటు ఏఐటీయుసి,హమలి వర్కర్స్ యూనియన్, ఆటో వర్కర్స్ యూనియన్, మోటార్ వర్కర్స్ యూనియన్,వ్యవసాయ కార్మిక సంఘం తదితర ప్రజా సంఘాల నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. పత్తికొండ సీపీఐ అభ్యర్థి రామచంద్రయ్య సోమవారం పత్తికొండలోని ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. రామచంద్రయ్యకు మద్దతుగా సీపీఐ నాయకులు రాజు ఆధ్వర్యంలో సుమారు వందమంది పార్టీ శ్రేణులు మూడు వాహనాల్లో నామి నేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లారు. మద్దూరు రాముడు, సులోచనమ్మ, నాగలక్ష్మమ్మ, రాముడు, లక్ష్మిదేవి, వర్కూరు రాముడు, చిన్నబజారి, అంజి, రమేష్, ఆంజనేయులు, గడ్డంనాగరాజు, సాగర్, పెద్దయ్య, మద్దిలేటి, డ్రైవర్ మాదవస్వామి, రైతు సంఘము రాజు, పోగుల గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆల్ పీపుల్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన రాజబాబు

విశాలాంధ్ర- కల్లూరు: ఆల్ పీపుల్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా తరిగోల రాజబాబు నామినేషన్ వేశారు. సోమవారం కలెక్టరేట్లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సృజనకు కర్నూల్ పార్లమెంటు అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను తరిగోల రాజబాబు అందజేశారు. రాజబాబు మాట్లాడుతూ తాను గత 30 ఏళ్లగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతూ బీసీల ఐక్యత, రాజ్యా ధికారం, విద్యా ,ఉద్యోగ, ఉపాధి తదితరకాల వాటిపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ బీసీలకు అండగా నిలుస్తూ రావడం జరిగిందన్నారు. మద్దిలేటి, శ్రీనివాసులు, ఉమామహేశ్వరి, బొమ్మసాని, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని ఆదరించండి : ఎమ్మెల్యే శ్రీదేవి

విశాలాంధ్ర-క్రిష్ణగిరి : రాష్ట్ర ప్రజల క్షేమం కోరేది వైసిపి ప్రభుత్వ మేనని సార్వత్రిక ఎన్నికల్లో అందరూ ఆదరించాలని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చుంచుఎర్రగుడి గ్రామంలో ఎన్నికల ప్రచారం ఆమె నిర్వహించారు. ముందుగా యూత్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి గజమాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ ప్రచారంలో భాగంగా ఆమె ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. మండల అధ్యక్షులు వెంకటరామ్ రెడ్డి, జెడ్పిటిసి కేయూ సుభాషిని, మండల కన్వీనర్ ఆర్‌వీ వెంకట్రాముడు, భీమ్ రెడ్డి, జనార్ధన్, రామకృష్ణ, మద్దయ్య, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని ఆమకతాడు గ్రామంలో ఎంపీపీ వెంకట్రామిరెడ్డి, జడ్పిటిసి సుభాషిని సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ భర్త బాల మిన్నేళ్ళ, మధుసూదన్ నాయుడు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో.. మండల పరిధిలోని మంగంపల్లి, బింగి దొడ్డి, కాసా పురం గ్రామాలలో ఎమ్మెల్యే తన యుడు రామ్మోహన్ రెడ్డి ఇంటిం టికి ప్రచారాన్ని ప్రారంభించారు. వైసీపీ ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి అందాలంటే మరొకసారి జగనన్నను ఆశీర్వదిం చాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99.5 శాతం నెరవేర్చిన ఘనత కేవలం సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కింది. ఇంటింటికి ప్రచార ఎన్నికల కార్యక్రమం చేపడుతూ ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసిపత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కంగాటి శ్రీదేవమ్మను, అత్యధిక మెజారిటీతో గెలిపించు కోవాలనికోరారు. మండల కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సచివాలయాల గృహసారథుల కన్వీనర్ దేశాయ్ షమీర్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి సుంకన్న,జగన్మోహన్ రెడ్డి, శ్రీనివాసులు, రాజు, వెంకట్ రాముడు,మండల వైసీపీ నాయకులు శ్రీరామ్ రెడ్డి, కొత్తూరు వెంకటేశ్వర్ రెడ్డి, పట్టణ కన్వీనర్ వెంకట్ నాయుడు, నరసాపురం కృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక..

విశాలాంధ్ర - తుగ్గలి: టీడీపీ మండల అధ్యక్షులు తిరుపాల్ ఆధ్వర్యంలో రాంపల్లి గ్రామం నుండి వైసీపీకి చెందిన 15 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పత్తికొండ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ శ్యామ్ కుమార్ పత్తికొండ టీడీపీ కార్యాలయంలో కండువా కప్పి ఆహ్వానించారు. వీరిలో రాంపల్లి గ్రామానికి చెందిన ఏకాశి ఓబులేసు, ఏకాశి ఓబులయ్య, పెద్ద పులికొండ,చిన్న పులికొండ,పావుల నాగన్న, పులికొండ రంగస్వామి, హోసూరురంగయ్య, చిట్యాల రంగనాయకులు, ఊరవుల జయరాముడు,దబ్బల రామాంజనేయులు, దబ్బల సతీష్ కుమార్,బుచ్చి రామానాయుడు తదితర కుటుంబాలకు చెందినవారున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వై.ఎస్.ఆర్.సి.పి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి నచ్చక టీడీపీ లో చేరడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే కూడా గ్రామ అభివృద్ధి కొరకు ఏనాడు ఆలోచించలేదని, మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంలో, చెరువులకు నీరు నింపడంలో, గ్రామ సర్పంచులను పట్టించుకోవడంలో, తాగునీటి ఎద్దడిని నివారించడంలో, పూర్తిగా విఫలమైందని, యువకుడు, చెప్తే వినేవాడు, అవసరానికి పాలికేవాడు అయిన కేఈ శ్యామ్ కుమార్ సమక్షంలో టీడీపీలో చేరడం జరిగిందన్నారు.

టీడీపీ ప్రభుత్వం వచ్చాక కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం : టీజీ భరత్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : తమ ప్రభుత్వం వచ్చాక కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని కర్నూలు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని టీజీ భరత్ కార్యాలయంలో వైఎస్సార్‌టీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వైవీ రమణతో పాటు మున్సిపాలిటీ రెగ్యులర్ యూనియన్, మున్సిపాలిటీ ఆప్కాస్ యూనియన్, ఇంజినీరింగ్ సెక్షన్ రెగ్యులర్, ఆప్కాస్ యూనియన్, జనరల్ హాస్పిటల్ ఆప్కాస్ వర్కర్లు, రైల్వే ఆప్కాస్ వర్కర్ల నాయకులు, సిబ్బంది తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టీజీ భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలు నష్టపోయాయన్నారు. టీడీపీతోనే న్యాయం జరుగుతుందని తెలుసుకొని పార్టీలో చేరిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం రాగానే కార్మికుల సమస్యలు ఒక్కొక్క టికీ పరిష్కరించే దిశగా ముందుకు వెళతామని పేర్కొన్నారు. రోజురోజుకూ టీడీపీ మరింత బలపడుతోందన్నారు. ప్రజలందరూ ఈ ఐదేళ్ల పాలన చూసి విసిగిపోయారన్నారు. పార్టీలో చేరిన వారిలో ఎంవీ నారాయణ, స్వాములు, పి. వెంకటరమణ, ఎస్. ప్రభాకర్ రెడ్డి, రత్నం, సి. రాజు, నాగరాజు, చంద్ర, సి. రమేష్, లక్ష్మయ్య, తదితరులు ఉన్నారు. వైఎస్సార్ టీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వై.వి రమణ మాట్లాడుతూలి కర్నూలు ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి అందించాలన్న లక్ష్యంతో రాజకీయాల్లోకి వస్తున్న టీజీ భరత్‌కు మద్దతు తెలుపుతున్నామన్నారు. కర్నూల్లో నిస్వార్థంగా సేవ చేసే టీజీ భరత్‌ను తామంతా కష్టపడి గెలిపించుకుం టామన్నారు.

అట్టహాసంగా వైసీపీ అభ్యర్థిగా సాయిప్రసాద్‌రెడ్డి నామినేషన్

విశాలాంధ్ర- ఆదోని : ఆదోని నియోజకవర్గం అసెంబ్లీ -146 వైసీపీ అభ్యర్థిగా సాయిప్రసాద్‌రెడ్డి వేలాది మంది కార్యకర్తలు, నాయకులు, అభిమానుల మధ్య అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయం నుండి యువ నాయకుడు జయమనోజ్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు భారీ ర్యాలీగా బయలుదేరి భీమాస్ సర్కిల్ మీదుగా ఎస్‌బీఐ బ్యాంకు వరకు ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం నామినేషన్ వేసేందుకు 5మందిని మాత్రమే అనుమతి ఇవ్వడంతో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి వైసీపీ అభ్యర్థిగా ఆదోని ఎన్నికల అధికారి శివ్‌నారాయణ్ శర్మకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశామని ఆదోనికి మెడికల్ కళాశాల, బైపాస్‌రోడ్డు నిర్మాణ పనులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనాలు, గ్రామాల్లో రోడ్లు, పట్టణంలోని వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు, నీటి సమస్య తలెత్తకుండ పంపింగ్ కోసం మోటార్లు, నాడు, నేడు కింద ప్రభుత్వ పాఠ శాలల అభివృద్ధి, నూతనంగా పాలిటెక్నిక్ కళాశాలతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజే శామన్నారు. నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పాటుపడుతానన్నారు. రాష్ట్రా నికి మరోసారి జగన్ సీఎం కావడం తథ్యమని తెలిపారు.

ప్రమాదంగ మారిన కల్వర్టు.. పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని గజ్జహల్లి నుండి ఆధోనికి వెళ్లే రోడ్డులో వేసిన పైప్ కల్వర్టు కుంగిపోవడంతో ప్రమాదకరంగ మారిన సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపించారు. నిత్యం ఆదోని, కర్నూల్, సిరుగుప్ప తదితర ప్రాంతాలకు ప్రయాణిస్తున్నామన్నారు. పైపులు వర్షానికి కుంగిపోయి ప్రమాదంగా ఉన్నాయని, కొద్దిగా ఆదమరిస్తే చాలు మరణమే గతి అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పైపులు కుంగిన చోట అధికారులు కొత్త పైపులను వేసి మరమ్మత్తు చేయకుండా నిర్లక్ష్యంగా వదిలివేసారని వాపోతున్నారు. కల్వర్టు పైపులు కంగిన చోట ఎలాంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయలేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మరమ్మతు చేయాలంటూ కల్వర్టు నిర్మించాలంటూ అధికారులకు ఎన్నోసార్లు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని ప్రజలు తెలిపారు. రోడ్డు గుంతల మయంగా కనీసం కాలినడకన నడవాలన్నా ఇబ్బంది కరంగా మారిందని ప్రజలు వాపోయారు. పైప్ కల్వర్టు ఇరువైపులా రక్షణ కూడా నిర్మించలేకపోయారని, దీనివల్ల ఇబ్బందిగా ఉన్నదని ప్రజలు అంటటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని, రోడ్డు మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కోడుమూరులో వైసీపీ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - కోడుమూరు : నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలో వైసీపీ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి డాక్టర్ స్టెల్లా సతీష్ వైసిపి శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోమవారం ఉదయం పట్టణంలోని స్థానిక ఒకటవ వార్డులో జడ్పీటీసీ రఘునాథరెడ్డి, మండల కన్వీనర్ రమేష్ నాయుడుల ఆధ్వర్యంలో వైసిపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాధులు,వైసిపి నాయకులు సొసైటీ కన్వీనర్ కృష్ణారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్,వైసిపి జిల్లా మైనారిటీ సెల్ విభాగం సెక్రటరీ సాజిద్ అలీ,వైసీపీ జిల్లా పబ్లిసిటీ వింగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంతకంటి మల్లారెడ్డి,తేనేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపిటిసిలు లింగన్న, రాఘవేంద్ర, బోరెల్లి సోమన్న,వార్డు సభ్యులు విష్ణు,వీరన్న,హనుమంతు, సుబ్బారావు స్వామి, డీలర్ జగదీష్, వీరన్న, మద్దిలేటి, సుంకన్న, మధు, ఆర్ పరమేష్, షేక్షావలి, మక్బుల్ బాష తదితరులు పాల్గొన్నారు.

నారాయణ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : పదోతరగతి పరీక్ష ఫలితాల్లో నారాయణ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ఏజీఎం రమేష్ కుమార్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను స్థానిక వెంకటరమణ కాలనిలో నారాయణ పాఠశాల ఆవరణలో సోమవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం రమేష్ కుమార్ మాట్లాడుతూ కష్టాన్ని ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని, అందుకు పది ఫలితాలు నిదర్శనమని అన్నారు. జిల్లావ్యాప్తంగా సి. కేదారేశ్వర 595, సి. అజయ్ కుమార్ 595, మార్కులు, టీ హారిత 594, శ్లోక 594, ఎం. ఇందిరా ప్రియదర్శిని 594, ఎం.వైభవి (594), కెవి లోహిక 594 మార్కులు సాధించారు. 593 మార్కులకుపైన ఇద్దరికి, 590 మార్కులపైన 26మంది, 550 మార్కులపైన 259మంది, 500 మార్కులు పైన 441మంది విద్యార్థులు రాణించడం గర్వకారణం అన్నారు. ముందుగా విద్యార్థుల తల్లిదండ్రులను కోఆర్డినేటర్ పుష్పగుచ్చం అందించి అభినందించారు. ఉత్తమ ఫలితాలకు కారణమైన గురువులు శ్రమిస్తేని సాధ్యమైందని అన్నారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, ఆర్ ఐ అన్వర్ బాష, ఈ చాంప్స్ కో ఆర్డినేటర్ శ్రీలక్ష్మి, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యవులు పాల్గొన్నారు.

నీటితో కళకళలాడుతున్న ఎల్లెల్సీ దిగువ కాలువ

విశాలాంధ్ర-హొళగుంద: హొళగుంద సమీపంలో ప్రవహించే ఎల్‌ఎల్సీ దిగువ కాలువ నీటితో కళకళలాడుతుంది. ప్రజల తాగునీటి అవసరాల కోసం తుంగభద్ర డ్యామ్ నుండి నెలపాటు తుంగభద్ర కూడా అధికారులు ఎల్లెల్సీ దిగువ కాలువకు నీటిని విడుదల చేశారు. డ్యామ్‌లో నీటిమట్టం తగ్గడం వల్ల కేవలం మూడు టీఎంసీలు నీటిని నిల్వ ఉంచుకొని అధికారులు కాల్వకు నీటి సరఫరాను బంద్ చేశారు. వంద వాగలిలో కొందరు రైతులు గేట్లను దించి వేయడంతో ఎల్లెల్సీ దిగివ కాలువలో నీరు నిలబడ్డాయి. దీనితో వండవాగలి, గజ్జెహళ్లి, కడ్లేమాగి తదితర గ్రామాల ప్రజలకు నీటి సమస్య తీరింది. దాదాపు మూడు అడుగుల మేర నీటిని నిల్వ ఉంచుకోవడం వల్ల పశువులకు, వన్య జీవులకు, పక్షులకు నీటికి ఇబ్బంది లేకుండా పోయింది. వేసవిలో నీటి సమస్య వల్ల రజకులు కులవృత్తికి స్వస్తి పలికేవారు అయితే ఎల్‌ఎల్సి దిగువ కాలువలు నీరు ఉండడం వల్ల కుల వృత్తిని రజకులు కొనసాగించారు. ఎండ వేడి నుండి ఉపశమనం పొందడానికి యువకులు ప్రజలు కాలువలో సేదతీరుతున్నారు. ప్రజలు ద్విచక్ర వాహనాలపై నీటి బిందెలనువేసుకొని తీసుకు వస్తున్నారు. ఎల్‌ఎల్సి దిగువ కాలువ నీటితో కళకళలాడుతుంది.

కిరాణా దుకాణంలో అగ్ని ప్రమాదం

రూ.7లక్షల దాకా ఆస్తి నష్టం

విశాలాంధ్ర - కోడుమూరు : పట్టణంలోని కర్నూలు-బళ్లారి ప్రధాన రహదారిలో ఉన్న శ్రీకృష్ణ జనరల్ స్టోర్ కిరాణా దుకాణం వెనకనున్న గోడౌన్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. సోమవారం ఉదయం శ్రీకృష్ణ జనరల్ స్టోర్ యజమాని బండ గోపాలకృష్ణ కుటుంబ సభ్యులు కిరాణా దుకాణం వెనుక భాగంలోని ఓ గదిలోనున్న మంచినీటి మోటర్ ఆన్ చేసిన వెంటనే వైర్ల ద్వారా షార్ట్ సర్క్యూట్ అయి మంటలు చెలరేగాయి. క్షణాల్లో మంటలు పెద్దఎత్తున ఎగిసిపడి కింది భాగంలోని గదిలోనున్న కిరాణా సరుకులు, గది పైభాగంలోనున్న రేకుల షెడ్డులోని వాషింగ్ మిషన్, ట్రెడ్ మిల్, ఎయిర్ కూలర్, సీలింగ్ ఫ్యాన్లు తదితర ఇంటి సామాగ్రితోపాటు దుస్తులు, వస్తువులు అన్ని మంటల్లో కాలి బూడిదయ్యాయి. మంటలు చెలరేగి అగ్నిప్రమాదం చోటు చేసుకున్న విషయాన్ని వెంటనే కోడుమూరు అగ్నిమాపక కేంద్రంనకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న వెంటనే అగ్నిమాపక కేంద్రం అధికారి మహబూబ్ దౌలత్ ఆధ్వర్యంలో ఫైర్ ఇంజన్‌తో పాటు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది దాదాపు రెండు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్ని ప్రమాదంలో దాదాపుగా రూ.7లక్షల దాకా ఆస్తి నష్టం వాటిల్లి ఉంటుందని మహబూబ్ దౌలత్ తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది సత్యం, ఏమహేశ్వర రెడ్డి, దివాకరరెడ్డి, బ్రహ్మయ్య, గిడ్డయ్య, రఘురాముడు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడే ప్రసక్తే లేదు..

విశాలాంధ్ర - హొలగుంద : మండలంలోని ముద్దాట మాగీలో టీడీపీ నుండి వైకాపాలు చేరినట్లు తప్పుడు ప్రచారం జరిగిందని, ప్రజలు ఎవరు నమ్మవద్దని మండల టీడీపీ కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య కోరారు. మండల టీడీపీ కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య సోమవారం విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలు రచ్చబండ, ఇంటి వద్ద కూర్చుంటే వైసీపీలో చేరినట్లు వైసీపీ నాయకులు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టీడీపీ నాయకులు హనుమం తప్ప, పెద్ద గాది లింగ ప్పా, చిన్న గాదలింగప్ప, బసవరాజా, మల్లప్ప, చిదానందప్ప, వీరితోపాటు 50 కుటుంబాలు వైకాపాను వీడి టీడీపీలో చేరారన్నారు. ఆలూరు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి వీరభద్ర గౌడ్, కర్నూలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు విజయానికి కృషి చేస్తా మని స్పష్టం చేశారు. ప్రాణం ఉన్నంతవరకు టీడీపీని వీడే ప్రసక్తే లేదని అన్నారు

జిల్లాలో బాలికలే టాప్ : డీఈవో

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : జిల్లా వ్యాప్తంగా 31181 మందికి గాను 30802 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు డీఈవో కె.సామ్యూల్ మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. సోమవారం పరీక్ష ఫలితాలు విడుదలైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బాలురు 57.22 శాతం, బాలికలు 68.35 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 30 పాఠశాలలు వందశాతం పాస్ అయినట్లు వారు తెలిపారు. నాలుగు పాఠశాలలకు సున్నా శాతం ఉత్తీర్ణత చ్చిందన్నారు. ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ 97.58శాతం, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల 42.44శాతం ఉత్తీర్ణత సాధించినట్లు డీఈవో వెల్లడించారు.

టీడీపీని వీడి వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - చిప్పగిరి : ఆలూరు నియోజకవర్గం హొలగుంద మండల పరిధిలోని సులువాయి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వైయస్‌ఆర్సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. సోమవారం మండల కేంద్రమైన చిప్పగిరి లోని ఆలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి బుసినే విరుపాక్షి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సులువావి గ్రామ సర్పంచ్ మౌలాలి, ఎంపీటీసీ సభ్యులు మల్లి, గ్రామ సచివాలయ కన్వీనర్ మహమ్మద్ రఫీ, వైసిపి నాయకులు పెద్ద వన్నూరు సాబ్ తోపాటు లింగా యాతి మల్లికార్జున, కళ్యాణ గౌడ్, బసప్ప , వీరేష్, మల్లయ్య, ఎస్ బాబు, ఆర్ భాష, లకు ఆలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి బుసినే విరుపాక్షి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు.

కాంగ్రెస్ పార్టీని ఆదరించండి..

విశాలాంధ్ర - కోసిగి: కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఆశీర్వదించాలని మంత్రాలయం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలేగార్ మురళీ కృష్ణ దొర అన్నారు. ఇటీవల జిల్లా పర్యటనలో వచ్చిన పీసీసీ అధ్యక్షురాలు షర్మిల చేతుల మీదుగా బీఫామ్ అందుకున్నారు. రాష్ట్రంలో సైతం కాంగ్రెస్‌కు ప్రతి ఒక్కరు ఆదరించి, అమూల్యమైన రెండు ఓట్లను హస్తం గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావాలన్నారు. బడుగు, బలహీన వర్గాల పార్టీ కాంగ్రెసేనని, 9 రకాల మేనిఫెస్టోతో ప్రతి ఒక్కరికి లబ్ధి పొందేలా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో తయారు చేసిందన్నారు. ఇండియా కూటమిలో భాగంగా ఉన్న మిత్రపక్షాలైన సీపీఐ, సీపీఐ(ఎం)లు సైతం తమకు అండగా నిలిచి పార్టీని అధికారంలో తీసుకో వచ్చేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు.

బెట్టింగ్ రాయుళ్లు అరెస్ట్..

విశాలాంధ్ర- ఆదోని : పట్టణం లో బెట్టింగ్ నిర్వహిస్తున్న నలుగు రిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.2.50లక్షలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని డీఎస్పీ శివ నారాయణస్వామి తెలిపారు. సోమవారం మూడవ పట్టణ పోలిస్‌స్టేషన్‌లో వివరాలను డీఎస్పీ తెలిపారు. ఐపిఎల్ బెట్టింగ్ నిర్వహిస్తున్న మహానంది, మహానంది కొడుకు బోయ రమేష్, ఎమ్మిగనూరుకు చెందిన షహీద్, బెస్త వినోద్‌లను బైపాస్ రోడ్డులో అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.2.50లక్షలు నగదుతో పాటు 4 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. మహానందిపై పట్టణంలోని వన్‌టౌన్, త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లలో బెట్టింగ్ కేసులు వున్నాయని తెలిపారు. మూడవ పట్టణ సీఐ నరసింహరాజు ఆధ్వర్యంలో బృందంగా ఏర్పడి ఎస్ఐ నరేంద్ర, సిబ్బంది పరశురామ్, పరమేష్, గిరిబాబు, నరసింహులు, హోంగార్డ్ ఇస్మాయిల్ బెట్టింగ్ రాయుళ్లను అరెస్టు చేయడంతో డీఎస్పీ వారిని అభినందించారు.

ఫేయిలయిన అభ్యర్థులకు మరో అవకాశం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలో పీజీ 2014 అంతకుముందు వివిధ కోర్సులో చదివి ఫెయిల్ అయిన అభ్యర్థులకు ఒక అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో స్పెషల్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు మంగళవారం రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.సుధీర్ ప్రేమ కుమార్ ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీజీ 2014, అంతకుముందు వివిధ కోర్సులు చదివి ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తులు ఏప్రిల్ 22 నుంచి మే 6 వరకు వారి కళాశాల ప్రిన్సిపల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఇతర వివరాలకు వారి కళాశాల ప్రిన్సిపాల్‌ను కలవాలని సూచించారు. ఇలాంటి అవకాశాన్ని విద్యార్థి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు,మంగళవారం 23,ఏప్రిల్ 2024

రైతులను మోసం చేసినందుకా మళ్ళీ పోచాకు ఎంపీ టికెట్

విశాలాంధ్ర - నంద్యాల : దొంగలముఠా లీడర్ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌అని, రైతులను మోసం చేసినందుకా మళ్ళీ సిట్టింగ్ ఎంపీ పోచాకు టికెట్ ఇచ్చారని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నంద్యాల టీడీపీ లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డా. బైరెడ్డి శబరి వేలాది టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో తరలివచ్చి నామినేషన్ దాఖలు చేశారు.అనంతరం నూనెపల్లె జంక్షన్‌లో జరిగిన ప్రచారసభలో బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎంగా ఒక్క అవకాశం ఇవ్వాలని జగన్ ప్రజలను వేడుకొని ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రప్రజల కష్టాలు తొలగించకుండా అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసి రాష్ట్ర సంపదను వైసీపీ నాయకులు లూటీ చేశారని ఆరోపించారు. నంద్యాల జిల్లాలో కరువుకు కారకులు వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యేలే అని, రైతులకు సాగునీరు ఇవ్వలేమని అధికారులతో నోటీసులు ఇప్పించిన ఘనత ఈ వైసీపీ ప్రజాప్రతినిధులకే దక్కిందని, గ్రామాల్లో, పట్టణాల్లో తాగునీటి కష్టాలకు కారకులు వీరేనని, మళ్ళీ వీరిని ఎంపీ, ఎమ్మెల్యేలుగా గెలిపించుకోవడం అవసరమా అని బైరెడ్డి ప్రశ్నించారు.అలగనూరు రిజర్వాయర్ కుంగి పోయి చుక్క నీరు లేకుండా ఐదేళ్ళు అవుతున్నా జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని, సిఎంను అడిగే ధైర్యం మన ఎంపీలు, ఎమ్మెల్యేలకు లేకపోవడం సిగ్గుచేటన్నారు.

ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి మాట్లాడుతూ జనసునామీలో జగన్ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమన్నారు.చంద్రబాబును ముఖ్యమంత్రి చేసి రాష్ట్ర ప్రజల కష్టాలు తొలగిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, అసెంబ్లీ అభ్యర్థి ఫరూక్ లతో పాటు టిడిపి, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొని ప్రసంగించారు.

శ్రీశైల నియోజకవర్గంలో బుడ్డా వర్సెస్ శిల్పా

- ఒకప్పటి ఆత్మకూరే.. నేటి శ్రీశైలంగా గుర్తింపు
- మూడు పర్యాయాలు టీడీపీ..
- ఐదుగురు పర్యాయాలు కాంగ్రెస్ గెలుపు

బుడ్డా వెంగళరెడ్డి
బుడ్డా సీతారామిరెడ్డి
బుడ్డా రాజశేఖర్‌రెడ్డి
ఏరాసు ప్రతాప్‌రెడ్డి
శిల్పా చక్రపాణిరెడ్డి

విశాలాంధ్ర-వెలుగోడు : ఉమ్మడి కర్నూలు జిల్లా ఆత్మకూరు రాజకీయ ముఖచిత్రం లో 1978 నుంచి 2019 వరకు జరిగిన ఎన్నికల్లో 3 సార్లు టిడిపి, 5 సార్లు కాంగ్రెస్, రెండుసార్లు వైసీపీ అభ్యర్థులు గెలుపొందారు. జిల్లాలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతంగా గుర్తింపు పొందిన ఈ గడ్డలో రెడ్ల ప్రాబల్యంతో వారే అన్ని సార్లు గెలిచారు. ఇతర సామాజిక వర్గాలకు ఎలాంటి చోటు దక్కలేదు. నందికొట్కూరు తాలూకా నుంచి 1978 లో ఆత్మకూరు నియోజకవర్గంగా ఏర్పడి, నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా 2009లో శ్రీశైలంగా ఏర్పడింది. వెలుగోడు మండలం వేల్పనూరు కేంద్రంగా బుడ్డా కుటుంబము నుంచే రాజకీయ చక్రం తిప్పి 5 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆత్మకూరు నియోజకవర్గంగా కొత్తపల్లి, పాములపాడు, ఆత్మకూరు, వెలుగోడు మండలాలు ఉండేవి. పునర్విభజన తర్వాత కొత్తపల్లి, పాములపాడు నందికొట్కూరులో కలువగా, శ్రీశైలం నియోజకవర్గముగా నంద్యాలలోని బండిఆత్మకూరు, మహానంది మండలాలు కలిశాయి.ముగ్గురు మంత్రి పదవులు అలంకరించారు.నందికొట్కూరు వాస్తవ్యులు 1978లో వెంగళరెడ్డి (కొక్కెరంచ)రవాణాశాఖ మంత్రిగా, ఎన్టీయార్ మంత్రివర్గంలో వేల్పనూరు బుడ్డా వెంగళ రెడ్డి 1985 లో కరువు సహాయ మంత్రిగా, వైఎస్సార్ మంత్రివర్గంలో ఏరాసు ప్రతాపరెడ్డి 2009లో న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారు.నాలుగు దశాబ్దాలు రెండు కుటుంబాలు బుడ్డా, ఏరాసు మధ్య పోరు నడవగా, శిల్పా శ్రీశైలంలోపాగా వేయడంతో బుడ్డా వర్సెస్ శిల్పాగా రాజకీయము ఏర్పడింది.1978లో ఆత్మకూరు కాంగ్రెస్ అభ్యర్థి ఏ.వెంగళరెడ్డి, జనతాపార్టీ అభ్యర్థి టి.రంగశాయిపై గెలుపొందారు. 22,562 మెజారిటీ పొందారు. 1983, 1985లో టీడీపీ అభ్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి జంగంరెడ్డి, జి.నాగలక్ష్మిరెడ్డి పై గెలుపొందారు. 15,772, 7,135 మెజారిటీ సాధించారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థి బుడ్డా వెంగళరెడ్డి, టీడీపీ అభ్యర్థి శివరామిరెడ్డిపై గెలుపొందారు. 25021 మెజారిటీ పొందారు. 1994లో ఏరాసు అయ్యపురెడ్డి కుటుంబం నుంచి ఏరాసు ప్రతాపరెడ్డి రాజకీయాల్లోకి వచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి ఏరాసు ప్రతాపరెడ్డి టీడీపీ అభ్యర్థి బుడ్డా వెంగళరెడ్డిపై గెలుపొందారు.6029 మెజారిటీ తెచ్చుకున్నారు.బుడ్డా వెంగళరెడ్డిని నక్సల్స్ హతమార్చడంతో ఆయన రెండో కుమారుడు బుడ్డా సీతారామిరెడ్డి రాజకీయాల్లోకి వచ్చాడు. 1999 లో టిడిపి అభ్యర్థి బుడ్డా సీతా రామిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి ఏరాసు ప్రతాపరెడ్డిపై 19038 మెజారిటీతో గెలుపొందారు.2004 లో కాంగ్రెస్ అభ్యర్థి ఏరాసు ప్రతాపరెడ్డి, టీడీపీ అభ్యర్థి బుడ్డా శైలజ పై 16,230 మెజారిటీతో గెలుపొందారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి ఏరాసు ప్రతాపరెడ్డి టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డిపై 4037 మెజారిటీతో గెలుపొందారు. 2014లో శిల్పా చక్రపాణిరెడ్డి రాజకీయ ఆరంగ్రేటం చేశారు. వైసీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి టీడీపీ అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డిపై 4,861 మెజారిటీతో గెలుపొందారు.2019 లో వైసీపీ అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డిపై 38,427 మెజార్టీతో గెలుపొందారు.ప్రస్తుతం వైసీపీ అభ్యర్థిగా శిల్పా చక్రపాణిరెడ్డి, టీడీపీ అభ్యర్థిగా బుడ్డా రాజశేఖర్ రెడ్డి గెలుపు కోసం హెూరా హెూరీగా పోరాడుతున్నారు. ఓటర్లు తమ ఓటును మే 13న ఎవరికి వేసి గెలిపిస్తారో వేచి చూడాల్సిందే మరీ..!

స్వతంత్ర అభ్యర్థులుగా భార్యాభర్తలు నామినేషన్

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : నంద్యాల పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థులుగా భార్యాభర్తలు నామినేషన్ దాఖలు చేసి కలెక్టర్ శ్రీనివాసులుకు పత్రాలు అందజేశారు. నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం పలూకూరుగ్రామానికి చెందిన భార్యాభర్తలు గగ్గేర వెంకటరమణ, గగ్గేర పుష్పావతిలు సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో వేరువేరుగా ప్రముఖ న్యాయవాది బాలహాజీ సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏపార్టీ అధికారంలో ఉన్న పేదలు బడుగు బలహీన వర్గాలు వారు వెనుకబడి పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పేదవారు ఆర్థికం గాను,రాజకీయంగాను అభివృద్ధి చెందాలంటే అందరూ కలిసి ఒక తాటిపై ముందుకు సాగాలన్నారు. బడుగు లందరూ ఏకమై రాజ్యాధికారం చేపట్టాలన్న సమయం వచ్చిందన్నారు. ప్రధానంగా "రాజ్యాధికారం లో మనకు వాటా అదే మన లక్ష్యం"అనే నినాదంతో ఎన్నికల ప్రచారంలో ప్రతి బడుగు బలహీన వర్గాలవారిని మేల్కొలిపి ముందుకు సాగుతామన్నారు. ముఖ్యంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో గార్మెంట్స్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, డిగ్రీ చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. నంద్యాల పార్లమెంటు పరిధిలో పురుషులు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే వారి వారి వృత్తులను బట్టి ప్రత్యేక సొసైటీలు ఏర్పాటు చేయాలని వారు తెలిపారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం రాష్ట్ర నాయకులు సుబ్బయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

పదిలో 69.45 శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల: రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో 69.45% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని 10 జెడ్పి ఉన్నత పాఠశాలలు, రెండు ప్రైవేటు, ఒకటి కేజీబీవీ, మరొకటి ఏపీ మోడల్ స్కూల్ లలోని 537 మంది విద్యార్థినీ విద్యార్థులు పది పరీక్షలు రాశారు. ఇందులో 373 మంది విద్యార్థిని విద్యార్థులు పాసై 69.45 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. 164 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాలేదు. మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థినిని గొంగటి తన్విత రెడ్డి 580 మార్కులు సాధించి మండలంలో టాపర్‌గా నిలిచారు. ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని పి.అలీహ సుల్తానా 556 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానం నిలిచారు. మండలంలోని 12 ప్రభుత్వ పాఠశాల్లో 476 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా 313 మంది ఉత్తీర్ణులైనారు. రెండు ప్రైవేట్ పాఠశాలల్లో 61మంది రాయగా 60 మంది ఉత్తీర్ణులు అయ్యారు. అబ్దులాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 11 మంది పరీక్షలు రాసి 11 మంది ఉత్తీర్ణులై 100% ఉత్తీర్ణ కాగా, తుమ్మలపెంట సమీపంలోని రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో 22 మంది పదో తరగతి పరీక్షలు రాయగా 22 మంది ఉత్తీర్ణులై 100% సాధించారు.

డీపాల్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : పది పరీక్ష ఫలితాల్లో డీపాల్ హైస్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతతో అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపల్ జైసన్ తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 150 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 150 మంది పాస్ అయ్యారన్నారు. 580 మార్కులు దాటిన వారిలో 8 మంది ఉన్నారని అన్నారు.స్కూల్ టాపర్స్ లోకేష్ 590, త్రిష 586, తబస్సుం 586, తనుశ్రీ 585, ఆదిత్య 584, శ్రీవల్లి 584, సాయి శ్రీ జాహ్నవీ 582, మానస 582 నిలిచారన్నారు.

గురురాజా ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు

విశాలాంధ్ర-నంద్యాల : పది ఫలితాల్లో నంద్యాల గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పదిఫలితాల్లో 594 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో సత్తా చాటారని స్కూలు డైరెక్టర్ పి.షావల్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో 594 మార్కులు జోషిత, హర్షితలు సాధించారని తెలిపారు. ప్రతిఇద్దరిలో ఒకరికి 500 మార్కు లకు పైగా సాధించారు. 550 మార్కులకు పైగా 97 మంది, 500 పైగా 214 మంది మార్కులు సాధించి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తెచ్చారని తెలిపారు.

పది ఫలితాల్లో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-బనగానపల్లె: సోమవారం విద్యాశాఖ ప్రకటించిన పది ఫలితాల్లో బనగానపల్లె ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారని పాఠశాల ప్రిన్సిపల్ సి.హెచ్.రామలక్ష్మి తెలిపారు.తమ పాఠశాల విద్యార్థులు వై.మహేష్‌బాబు 579, శివమణి నాయక్ 577, కే.హరిణి 576, పి.రిషి గణేష్ 575, భాను ప్రకాష్ 570, ఆర్.లక్ష్మీ ప్రసన్న 569, ఎస్. హజరబి 563, ఎం. గౌతమి 562, బి. లిఖిత 561, రాజేశ్వరి 554 వీరితో కలిపి మొత్తం 27 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారని పాఠశాలలో మొత్తం 91 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 87 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 95.6 శాతం పాస్ పర్సంటేజ్ తీసుకొచ్చారని ఇంతటి ఘనవిజయాన్ని సాధించడానికి కారణమైన పాఠశాల అధ్యాపక బృందాన్ని విద్యార్థినీ విద్యార్థులను ప్రిన్సిపల్ సి.హెచ్ రామలక్ష్మి అభినందించారు.

హాస్పిటల్ ప్రారంభించిన బి.సి.రాజారెడ్డి

విశాలాంధ్ర-బనగానపల్లె: పట్టణం పెండేకంటినగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన దియా హాస్పిటల్ ప్రారంభోత్సవానికి మాజీ సర్పంచ్ బి.సి. రాజారెడ్డి హాజరై ప్రారంభించారు. ఎల్ఐసి యేసురత్నం ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరై హాస్పిటల్ ను నెలకొల్పిన డాక్టర్ ఎం.ప్రశాంతి, డాక్టర్ పి.లక్ష్మి రాఘవేంద్ర దంపతులను ప్రత్యేకంగా అభినందించి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

పది పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

విశాలాంధ్ర -వెలుగోడు : వెలుగోడు మండలంలో పదిలో మొత్తం 608 మంది పరీక్షలు వ్రాయగా , 512 మంది ఉత్తీర్ణత సాధించి 84 శాతం పొందారని ఎంఈవో బ్రహ్మం నాయక్ తెలిపారు. రేగడగూడూర్ జడ్పి హై స్కూల్ లో 37 మంది కి గాను , 34 మంది ఉత్తీర్ణత సాధించి 92.5 శాతం పొందగా , 527 మార్కుల తో ఎస్.ఎండి హాకిబ్ స్కూలు టాపర్ గా నిలిచారు. వేల్పనూరు జెడ్పీ హైస్కూల్ లో 72 మందికి గాను 55 మంది ఉత్తీర్ణత సాధించి 76 శాతం సాధించారు. 541 మార్కుల తో సాగర్ విద్యార్థి స్కూల్ టాపర్ గా నిలిచారు.వెలుగోడు జెడ్పీ హైస్కూల్ లో 237 మందికి గాను , 171 మంది ఉత్తీర్ణత సాధించి 72.5 శాతం పొందారు.550 మార్కుల తో షేక్ సానియా టాపర్ గా వచ్చారు. ఏ.పి.మాడల్ స్కూల్ లో 98 మందికి గాను 98 మంది ఉత్తీర్ణత పొంది 100 శాతం సాధించారు.593 మార్కుల తో సాయి చరణ్ స్కూల్ టాపర్ గానే కాక మండల టాపర్ గా నిలిచారు.కెజిబివి స్కూల్ లో 34 మందికి గాను 26 మంది ఉత్తీర్ణత పొంది 76 శాతం సాధించగా , 523 మార్కుల తో సాయితేజ్ స్కూల్ టాపర్ గా నిలిచారు.లిటిల్ ఏంజిల్స్ హైస్కూల్ లో 54 మందికి గాను 52 మంది ఉత్తీర్ణత పొంది , 578 మార్కుల తో అనిషా తబసుమ్ స్కూల్ టాపర్ గా నిలిచారని తెలిపారు.

చాగలమర్రి : మండల వ్యాప్తంగా ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో చాగలమర్రి బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన మోమిన్ 573 మార్కుల సాధించి మండల ప్రథమ స్థానంలో నిలిచింది. మండల వ్యాప్తంగా ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్కటి కూడా 90శాతం ఉత్తీర్ణత సాధించలేకపోయింది. చాగలమర్రి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 247మందికి గాను 182మంది ఉత్తీర్ణత సాధించి 74శాతం ఉత్తీరత సాదించాలరు . మండలంలోని చిన్నవంగలి జడ్పీ ఉన్నత పాఠశాల71మందికి గాను 49మంది ఉత్తీర్ణత సాధించి 69శాతం, చింతలచెరువు పాఠశాల 27 మందికి గాను 19మంది ఉత్తీర్ణత సాధించి 70శాతం, పెద్దబోధనం ఉన్నత పాఠశాలలో 30మందికి 20మంది ఉత్తీర్ణత సాదించి 67శాతం, మండలంలోని మద్దూరు ఉన్నత పాఠశాలలో 27మందికి 23మంది ఉత్తీర్ణత సాధించి 85 శాతం, చాగలమర్రి జడ్పీబాలికల ఉన్నత పాఠశాలలో 93 మందికి 82 మంది ఉత్తీర్ణత సాధించి 88శాతం, కస్తూర్బా బాలికల పాఠశాలలో 36 మందికి 32మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించి 89శాతం ఉత్తీర్ణత సాధించారు.

ఆత్మకూరు టౌన్ : 2023- 24 పదోతరగతి ఫలితాల్లో ఆత్మకూరు పట్టణంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయం బాలికలు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ శ్యామల తెలిపారు. 37 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 37మంది విద్యార్థులు మంచి మార్కులతో పాసై నంద్యాల జిల్లాలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో ఆత్మకూరు విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారని, చిమ్మి హంసీక 600 మార్కులకు గాను 569 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచారని, చిమ్మి జాస్మిన్ 600 మార్కులకు గాను 544 మార్కులు సాధించి రెండవ స్థానంలో, మురహరి మౌనిక 600 మార్కులకు గాను 534 మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచారని, మంచి ఫలితాలు సాధించిన బాలికలను, ఉపాధ్యాయినీలకు ప్రిన్సిపాల్ శ్యామల అభినందించారు.

పది పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు విజయభేరి

KAKI AKSHAYA

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్: జిల్లాలో శ్రీచైతన్య విద్యా సంస్థలు ప్రభజనాన్ని సృష్టించిన ఘనత శ్రీచైతన్యకే దక్కిందని ఏజీఎం సురేష్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 600 గాను 596 ముగ్గురు విద్యార్థులు సాధించిన ఘనత ఏకైక సంస్థ శ్రీ చైతన్య స్కూల్‌కే దక్కిందన్నారు. 595 ఇద్దరూ 594 /9 మంది 593/ 5 మంది, 592/ఇద్దరు సాధించారని వారు తెలిపారు. 590 పైన మార్కులు 34 మంది విద్యార్థులు ఘనత సాధించారు. 580 మార్కులు 92 మంది సాధించారు. 570 పైన మార్కులు 173 మంది సాధించారు. 500 పైన మార్కులు 324 మంది సాధించారని వారు తెలిపారు. ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కృషి చేసిన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి కర్నూల్ మరియు నంద్యాల జిల్లా ఏజీఎం సురేష్ అభినందనలు తెలియజేశారు.

విద్యానగర్ మాంటిస్సోరి: స్థానిక విద్యానగర్ మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో 600 గాను 595 మార్కులు సాధించి ప్రభంజనాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినంద సభలో ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో వరుసగా 595, 594, 593, 592, మార్కులతో పాటుగా 46 మంది విద్యార్థులకు 550 పైగా మార్కులు 87 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి విజయకేతనాన్ని ఎగరవేశారు. పాఠశాల కరస్పాండెంట్ కేఎన్‌వీ రాజశేఖర్ విద్యార్థులను ఉపాధ్యాయుల బృందాన్ని అభినందిస్తూ ఇంతటి ఘనంగా విజయాన్ని సాధించడం ఆశించే దిగిన విషయం అన్నారు.

శ్రీలక్ష్మి విద్యార్థుల విజయోత్సవం:

కర్నూలు సిటీ : శ్రీలక్ష్మి విద్యాసంస్థల విద్యార్థులు పదవతరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటారు. సోమవారం వెలువడిన పదవతరగతి ఫలితాల్లో శ్రీలక్ష్మి విద్యాసంస్థలకు చెందిన 120మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి టాపర్స్ నిలిచారు. సయ్యద ఫయిజా సారా 594, ఎం. లాస్య 592, సభా ఫాతిమా 589, చంద్రిక, 585,వైభవ్ 584,లిఖిత్ 581, రజిత,అదీన 576, గణితంలో 30 మంది విద్యార్థులు 100కి 100 మార్కులు సాధించారు. పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ప్రతి సంవత్సరం ఎస్.ఎస్.సి., ఫలితాల్లో విజయాలు సాధించినందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందన్నారు.

పది ఫలితాల్లో మండల టాపర్ కాకి అక్షయ :

హెూళగుంద: జిల్లా పరిషత్ హైస్కూల్లో గత నెలలో జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల టాపర్‌గా కాకి అక్షయ 565 మార్కులు సాధించిందని హెడ్మాస్టర్ నజీర్ అహ్మద్ సోమవారం విలేకరులకు తెలిపారు. హైస్కూల్లో 314 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 113 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని హైస్కూల్లో 37శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని అన్నారు. కాకి అక్షయ 565 మార్కులు సాధించిందని ద్వితీయ స్థానంలో ఆర్ హిందూజ 560 మార్కులు సాధించిందని తృతీయ స్థానంలో సి.ముస్కాన్ 540 మార్కులు సాధించిందని అన్నారు. హై స్కూల్లో మొదటి స్థానంలో 73 మంది, ద్వితీయ స్థానంలో 23 మంది, తృతీయ స్థానంలో 17 మంది అయ్యారని అన్నారు. ఇంగళద హాల్ జడ్పీ హైస్కూల్లో 49 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 33 మంది ఉత్తీర్ణులయ్యారని, హై స్కూల్‌లో 67శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైన వారిని హెడ్మాస్టర్ శ్రీనివాసులు తెలిపారు. హెచ్ రమేష్ 515 మార్కులు వచ్చాయని, అనిల్ కుమార్‌కు 487, ఎం ముసాయి కు457 మార్కులు వచ్చాయని అన్నారు. ఎల్లార్తి జడ్పీ హైస్కూల్లో 19 మంది విద్యార్థులు హాజరుకాగా 7 మంది ఉత్తీర్ణులయ్యారు. వైభవాని 367 మార్కులు సాధించింది. గజ్జెహల్లి జడ్పీ హైస్కూల్లో 27 విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా కేవలం నలుగురు మాత్రమే ఉత్తర్ణులయ్యారన్నారు. హైస్కూల్లో 14 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఎం సరస్వతి 347 మార్కులను సాధించింది సులువాయి జడ్పీ హైస్కూల్లో 37 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని, ఆరుగురు విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులు కాగా హైస్కూల్లో 16శాతం మంది విద్యార్థులు ఉత్తర్ణులు అయ్యారు టీ పార్వతి 487 మార్కులను సాధించింది. హెబ్బటం జడ్పీ హైస్కూల్లో 77 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 29 మంది ఉత్తీర్ణులయ్యారు హై స్కూల్ కూల్లో 37 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా సాయికుమార్ 487 మార్కులను సాధించి హై స్కూల్ టాపర్గా నిలిచాడు అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయా పాఠశాలల హెడ్మాస్టర్లు ఉపాధ్యాయులు అభినందించారు. చక్కటి విద్యాబోధన విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్తీర్ణులయ్యారని హెడ్మాస్టర్ నజీర్ అహ్మద్ తెలిపారు

సమైక్య పోరాటాలతోనే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఉద్యోగులందరూ సమైక్యంగా పోరాడినపుడే సమస్యలు పరిష్కారమవుతాయని ఏపీ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక చైర్మన్ కె. ఆర్ సూర్యనారాయణ తెలిపారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం సోమవారం మాధవ నగర్ దేవి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగ , ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల దీర్ఘకాలిక అపరిష్కృత సమస్యల పరిష్కారానికి 30 సంఘాలతో కూటమిగా ఏర్పడినట్లు చెప్పారు.ఉద్యోగులు ఆత్మాభిమానంతో బాధ్యతలు నిర్వర్తించేందుకు వారి న్యాయబద్ధమైన హక్కులను సాధించాల్సిన అవసరం ఉందన్నారు.పాత పెన్షన్ స్కీం(ఓపీఎస్) పునరుద్ధరణ, 12వ పీఆర్సీ సత్వర అమలు, సకాలంలో డీఏల చెల్లింపు, బకాయి ఉన్న రూ.25 వేల కోట్లకుపైగా పీఆర్సీ, డీఏ తదితరాల చెల్లింపు, ఒకటో తేదీన జీతాలు, పెన్షన్ల చెల్లింపు చట్టబద్ధం, ఎన్ఎంఆర్, కంటింజెంట్, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, పెన్షనర్లకు అదనపు క్వాంటామ్ పెన్షన్ అమలు, మెరుగైన హెల్త్ స్కీమ్, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇంటి స్థలాలు, టీచర్స్ యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ సమస్యకు శాశ్వత పరిష్కారం, మెరుగైన విద్యావ్యవస్థ ఏర్పాటుకు చట్టబద్ధ చర్యలు, గ్రామ, వార్డు, సచివాలయ ఉద్యోగులకునోషనల్ ఇంక్రిమెంట్లు, సర్వీస్ రూల్స్ అమలు, సంస్థాగత సమస్యల పరిష్కారం, ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలని తీర్మానించారు.

తెలుగుదేశం పార్టీలోకి వలసలు..!

విశాలాంధ్ర-డోన్ : తెలుగుదేశం పార్టీలోకి వైసీపీ నుంచి వచ్చి చేరుతున్న వారి సంఖ్య వెల్లువలా కొనసాగుతోంది. వేల కుటుంబాలు డోన్ శాసనసభా స్థానం నుంచి ఎన్‌డిఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డిపై నమ్మకంతో టిడిపిలో బేషరతుగా చేతున్నారు. సోమవారం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ముఖ్య అనుచరులుగా పేరుగాంచిన డోన్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది కోట్ల హరిశ్చంద్రారెడ్డి, వనసంరక్షణ సమితి అధ్యక్షుడు ధర్మవరం భూపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో తదితర సుమారు 80 కుటుంబాల చెందిన వారు టిడిపి కీలక నేత సమక్షంలో సోమవారం తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. మరో వైపు కోట్ల సూర్య ప్రకాశ్‌రెడ్డి, కోట్ల సుజాతమ్మల ఆధ్వర్యంలో డోన్ మండలం ఇందిరాంపల్లె గ్రామానికి చెందిన 30 కుటుంబాల వారు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. గత కొన్ని రోజులుగా పట్టణంలోని 4వవార్డు కౌన్సిలర్ సుబ్బలక్ష్మమ్మ వైసీపీని టిడిపిలో చేరారు. వైసీపీ సీనియర్ నాయకుడు శేషశైనా గుప్తా, ప్రముఖ ఆర్యవేశ్య నాయకులు వైసీపీని టీడీపీ చేరారు. ఈ సందర్భంగా కొత్తగా పార్టీలో చేరిన వారు కోట్ల కుటుంబంతో కలిసి పని చేయడం ఆనందంగా ఉందన్నారు. నీతి, నిజాయితీకి విలువనిచ్చే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వెల్లువలా వలసలతో ప్రత్యర్థి వర్గంలో ప్రకంపనలు చోటు చేసుకుంటున్నాయన్న చర్చ నియోజకవర్గంలో సాగుతోంది.

అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టండి-ఎమ్మెల్యే గంగుల

విశాలాంధ్ర-చాగలమర్రి : రాష్ట్రంలో జరుగుతన్న సార్వత్రిక ఎన్నికల్లో అభివృద్ధి,సంక్షేమానికి పట్టం కట్టాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి కోరారు.సోమవారం చాగలమర్రి పట్టణంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆయనకు జేసీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ షేక్ బాబులాల్ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు గజమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట వేసిన వైసీపీకి పట్టం కట్టాలని ఎమ్మెల్యే గంగుల పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఆళ్లగడ్డ నుండి తనను,నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానందారెడ్డి లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి రమణ,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, వైసిపి నాయకులు వైస్ ఎంపిపి రఫి,మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం,ఉప సర్పంచ్ సోహెల్, వార్డు సభ్యులు బ్రాందిన్,పెయింటర్ షరీఫ్,ఆర్ఎస్‌రమణ,చక్రం బీడి షబ్బీర్,నాయబ్ రసూల్,ఖాదర్ బాష, గేట్లమాబు, ఐడియా బాబు,నాగేంద్ర,షబ్బీర్,ప్రచార కార్యదర్శి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం-గౌరు చరితరెడ్డి

విశాలాంధ్ర -గడివేముల : రాష్ట్రాభివృద్ధి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని పాణ్యం అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి గౌరు చరిత రెడ్డి అన్నారు.మండల పరిధిలోని ఆళ్లగడ్డ, బుజునూరు, గ్రంధివేముల, కోరటమద్ది,దుర్వేసి గ్రామాల్లో మండల టీడీపీ కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా పాణ్యం అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని అయన సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఉంటుందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో గంజాయికి ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందని,అరాచకాలు,అల్లర్లు తప్పా రాష్ట్రా ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమిలేదన్నారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలను అద్దుకుంటామన్నారు. అలాగే 2024 ఎలక్షన్‌లో ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులకు మీ విలువైన ఓటువేసి వేయించి గెలిపించాలని ఆమె అన్నారు. కార్యక్రమం ఆళ్లగడ్డ ఈశ్వరరెడ్డి, పంట రాంచంద్రారెడ్డి, పంట దిలీప్ కుమార్ రెడ్డి, కోరటమద్ది ఆచారి, దుర్వేసి కృష్ణ యాదవ్, మాజీ ఎంపీపీ వంగల శ్రీనివాసరెడ్డి, శుభద్రమ్మ, ఒడ్డు లక్ష్మి దేవి, అనసూయమ్మ, గ్రంధివేముల రాంమ్మోహన్ రెడ్డి,గని హర్ష వర్ధన్, గని ప్రసాద్,టీడీపీ మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీఎస్పీ అభ్యర్థి నామినేషన్

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : 135-శ్రీశైలం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఆత్మకూరులో సోమవారం మధ్యాహ్నం 12:27 గంటలకు బహుజన్ సమాజ్ పార్టీ (బి.ఎస్.పి) తరుపున పల్లె చంద్రశేఖర్ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసియున్నారు.అంతంతరం పాత బస్టాండ్‌లోని డా.బి ఆర్. అంబేద్కర్ కీ పూల మాలతో నివాలు అర్పించారు. పల్లె చంద్రశేఖర్ మాట్లాడుతూ డా.బి ఆర్.అంబేద్కర్ ప్రతి మనిషికి ఓటు హక్కును తెచ్చిన మహానీయుడు మీ ఓట్లు మీరు వేసుకొని మీరు రాజ్యాధికారం కోసం పాటు పడాలి ఆయన మనకు స్ఫూర్తిగా దాయకమన్నారు.నేను నామినేషన్ వేయగలిగాను అంటే అది డా.బిఆర్. అంబేద్కర్ పుణ్యమే జోహార్ డా.బి ఆర్.అంబేద్కర్ కచ్చితంగా మన జాతులను కలుపుకొని గెలుపు దిశగా అడుగులు వేస్తాం అన్నారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఇన్చార్జి,నందికొట్కూర్ బీఎస్పీ ఎంఎల్ఏ అభ్యర్థి గద్దల లాజర్, శ్రీశైలం నియోజకవర్గం కన్వీనర్ పి.శ్యామ్, ఆత్మకూర్ మండల అధ్యక్షుడు బి.మహేష్, సీనియర్ నాయకులు రాజు, రంగా మరియు నరేష్,చిట్టి,తదితరులు పాల్గొన్నారు.